విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆనకట్టలో గుర్రపు డెక్కను తొలగించి ఆరోగ్యాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉదయగిరి గ్రామ మొదట్లో ఉన్న ఆనకట్ట నీటిలో గుర్రపు డెక్క నాచును తొలగించి గ్రామస్తులకు ఆరోగ్య పరిరక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు. ఉదయగిరి గ్రామ ఆనకట్టలో నీళ్లు సమృద్ధిగా ఉన్నాయని ఈ నీటిని ఉదయగిరి వాసులకు రక్షిత నీటి పథకం ద్వారా అందిస్తున్నారని, అయితే గత కొన్నేళ్లుగా ఈ నీటిపై దట్టమైన గుర్రపు డెక్క నాచు పేరుకు పోయిందన్నారు. దీనివల్ల దోమలు విపరీతంగా ప్రబలి గ్రామస్తులను చాలా ఇబ్బంది పెడుతున్నాయన్నారు. అంతే కాకుండా చాలా రోగాలు, జ్వరాలు దీని వల్ల వ్యాపిస్తున్నాయని తెలిపారు. ఈ నీటి నుంచి విపరీతమైన దుర్వాసన కూడా వస్తోంది. దీని వల్ల కూడా చాలా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయమై గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని తక్షణం ఈ గుర్రపు డెక్క నాచును తొలగించి, గ్రామస్తులకు ఆరోగ్య పరిరక్షణ కల్పించాలని కోరారు

సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా

- అధికారులనే బ్లాక్ మెయిల్ చేస్తూ దోపిడీ
- 15 ఏళ్లుగా పాతుకుపోయిన ప్రైవేట్ సిబ్బంది
- అధికారుల పోస్టింగ్‌లు, ట్రాన్స్ ఫర్స్ వారి కనుసన్నల్లోనే

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే ప్రైవేట్ వ్యక్తులు తమ హవా ను కొనసాగిస్తున్నారు. కార్యాలయంలో సిబ్బందిగా పనిచేస్తున్న 6 మంది ప్రైవేట్ వ్యక్తులు చెప్పిందే వేదంగా అధికారులు పని చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అధికారులనే బ్లాక్ మెయిల్ చేసే స్థాయికి సిబ్బంది ఎదిగారు. కార్యాలయంలో 15 ఏళ్లుగా పనిచేసే ఒక వ్యక్తి చెప్పిందే రేటు, చెప్పిన వ్యక్తుల దగ్గర మాత్రమే డాక్యుమెంట్స్ సిద్ధం చేసుకోవాలి. ఆలా కాదని డాక్యుమెంట్స్ తెస్తే వారికి రిజిస్ట్రేషన్ జరగదు. ఈసీ, పబ్లిక్ కాపీ, మాన్యువల్ ఈసీ, మార్కెట్ వాల్యూ, తదితర డీ అకౌంట్ కు సంబంధించిన పనులన్నీ వీరే చక్కబెడతారు. ప్రభుత్వ అధికారులు కేవలం సంవత్సరం, రెండు సంవత్సరాలు మాత్రమే ఇక్కడ పని చేస్తే, వీరు మాత్రం 15 ఏళ్లుగా కార్యాలయాన్ని శాసిస్తున్నారు. ఇటీవల ఒక అటెండర్ ను సైతం డిప్యూటేషన్ మీద పంపడానికి శత విధాలా ప్రయత్నం చేశారు. సబ్ రిజిస్ట్రార్ చొరవ తీసుకోవడంతో ఆ డిప్యూటేషన్ ఆగిపోయింది. ఎంతటి అధికారిని అయినా ట్రాన్స్ఫర్ చేసే విధంగా ఈ వ్యక్తులు తయారయ్యారు. కార్యా లయంలోని ప్రతి పనికి ఒక రేటు, ఎక్కడ ఇవ్వాలో, ఎలా ఇవ్వాలో మొత్తం నిర్ణయించి, సాయంత్రానికి పంపకాలు చేసే పని కూడా వీరే తీసుకుంటారు. క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్ కు వచ్చే ప్రజలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారు. అవినీతికి అడ్డాగా, సిన్సియర్ అధికారులను ట్రాన్స్ఫర్ చేసే మాఫియాగా ఈ ముఠా మారి కార్యాలయాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న తంతును జిల్లా రిజిస్ట్రార్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు జిల్లా లో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. కావలి ప్రాంతంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలలను ఆయన శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ టీచర్లతో విద్యా రంగంలో అవసరం అయిన వసతులు, జరుగుతున్న అభివృద్ధి, ,ఉపాధ్యా యులకు సంబంధించిన సమస్యలపై ఆయన క్షుణ్ణంగా చర్చించి అందుకు సంబంధించి పరిష్కారాల కార్యచరణను వివరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ కూడా ప్రజాస్వామ్యం లో మార్పు జరిగినప్పుడు అందరికి ప్రయోజనం ఉంటుంది అన్న భావనతో సేవాభావం కలిగిన మంచి వ్యక్తి అయిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఈ సారి ఓటు వేస్తామని టీచర్లు అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడడం సంతోషం గా ఉందని నగరంలో ని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. అనతరం చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు చూపిస్తున్న విశేష ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు.6 సంవత్సరాలు పాటు మీతో నే ఉంటూ మీ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పట్టణానికి చెందిన నాయకులు దామిశెట్టి సుధీర్ నాయు డు, ప్రసన్నాంజనేయులు, అనురాధ, మునీర్ జాన్, తదితరులు చంద్రశేఖర్ రెడ్డి వెంట తిరిగి అన్ని పాఠశాలల్లో ప్రచారం చేశారు.

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి: డ్వామా పీడీ

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం లోని నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న లేఅవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ ఉగాది నాటికి ప్రభుత్వం నిర్దేశించిన 330 గృహాలలో గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థపద సంచాలకులు డి వెంకట్రావు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతిపై శనివారం బోగోలు మేజర్ పంచాయతీ లోని లేఅవుటలను పరిశీలించిన అనంత రం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాల విష యంలో ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని అందుకు అను గుణంగా అధికారులందరూ పనిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ లక్ష్మీ నారాయణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోవిందరావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటయ్య, ఇంజనీరింగ్ సహాయకులు కన్వర్జెన్సీ సిబ్బంది ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో ఆమ్ ఆద్మీ బలోపేతం

ఆమ్ ఆద్మీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణి నాయుడు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ లో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొంది స్తున్నామని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణి నాయుడు (న్యూఢిల్లీ) పేర్కొన్నారు. నెల్లూరులోని టౌన్ హాల్లో శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మణి నాయుడు పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా చేపట్టాలని పిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 175 స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా సభ్యత్వ నమోదు పై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీ గుర్తు చీపురు కట్ట కు విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లాల వారీగా పార్టీ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ బాధ్యులు హాజరయ్యారు. సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సర్దార్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, రాష్ట్ర కన్వీనర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - కావలి: రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపిఈఆర్‌సి) ఆధ్వర్యంలో శనివారం ఆన్లైన్ విద్యుత్ బహిరంగ ప్రజా అభిప్రాయ సేకరణ పట్టణంలోని డిప్యూటీ సబ్ డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రతినెల విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన చేస్తున్నదని విమర్శించారు. అన్ని కేటగిరీల కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు విధించి తద్వారా ప్రజలపై, రైతులపై విద్యుత్ భారాలను మోపాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. డిస్కంలు ప్రతిపాదించిన లోటు రూ.12,927 కోట్లను ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రైతులు, ప్రజలపై బారాలు మోపకుండా ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా టారిఫ్ పెంపు, స్లాబులు మార్పిడి, ఫిక్స్ డ్ చార్జీలు, ఇంకా ఇతర రూపాలలో వినియోగదారులపై ప్రభుత్వం భారాలు మోపిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్తుకు కోతలు పెట్టిందన్నారు. ప్రాంతాలతో నిమిత్తం లేకుండా అర్హత ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్తు కొనసాగించాలన్నారు.

అనుమతి నిల్..తరలింపు ఫుల్

విశాలాంధ్ర- నెల్లూరు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ పెన్నా నది పరివాహకంలో ఇసుక నిల్వలు పూర్తిగా నిండుకోవడంతో అప్పటి టిడిపి ప్రభుత్వం ఇక్కడ ఇసుక రీచ్ ని రద్దు చేసింది. అప్పటినుంచి ఇక్కడ ఇసుక తరలింపులు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు ఇక్కడ ఇసుక రీచ్ తిరిగి ప్రారంభించలేదు. గత తుఫాను ప్రభావం వల్ల జొన్నవాడ పెన్నా పరివాహ ప్రదేశాల్లో ఇసుక నిల్వలు కొంచెం వచ్చాయి. రాష్ట్రంలో ఇసుక దోపిడీతో ఎంతో అనుభవం ఉన్న జేపీ కంపెనీ వారి దృష్టి ఈ ఇసుక నిలవలపై పడింది. చూసిందే తడువుగా శుక్రవారం రాత్రి నుంచి ఎలాంటి అనుమతులు లేకపోయినా జెపి కంపెనీ యంత్రాలు లారీలను తీసుకొని వచ్చి ఈ ఇసుక తరలింపు ప్రారంభించింది. తరలిస్తే భూగర్భ జలాలు పడిపోయి జొన్నవాడకు తాగునీరు సాగునీరు కొరతలు ఏర్పడుతుందని ఆందోళనలతో జొన్నవాడ గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య గ్రామస్తులు వెళ్లి ఇసుక తరలింపును అడ్డుకున్నారు. దీంతో తమకు అనుమతి ఉందని కంపెనీ వారు బుకాయించడంతో అనుమతి చూపాలని సర్పంచి గ్రామస్తులు నిలదీయడంతో కంపెనీ యాజమాన్యం నీళ్లు నమిలింది. సర్పంచ్ ఈ విషయం పోలీసులకు సెబ్ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించినా అధికారులు పట్టించుకోలేదు. మరికొంత సమయానికి రెవెన్యూ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకోవడం విశేషం . దీంతో జాయింట్ కలెక్టర్ కు సమాచారం ఇవ్వగా జాయింట్ కలెక్టర్ జొన్నవాడ రిచ్ కు అనుమతి లేదని విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జేపీ కంపెనీకి ఒత్తిడి గురైన పోలీసులు వచ్చే నిలిపివేసిన ఇసుక లారీలను వదిలించారు. బహిరంగంగా దోపిడీ చేస్తున్న వారిని వదిలిపెట్టి అధికారులు దగ్గరుండి సహకరించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేడు మార్క్స్, అంబేద్కర్, ఫూలే, పెరియార్, స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో సదస్సు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈ నెల 22వ తేది ఆదివారం ఉదయం పది గంటలకు కందుకూరు పట్టణంలోని విక్కిరాల పేటరోడ్డు విజయ బాలాజీ కళ్యాణ మండపంలో మార్క్స్, అంబేద్కర్, ఫూలే, పెరియార్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించ నున్నట్లు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిమాలకొండయ్య,షేక్ హుస్సేన్ తెలిపారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం భారత సమాజంలో మతరక్కసి విలయ తాండవం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వామపక్ష మేధావులు దళిత, ప్రజా సంఘాల మేధావుల ఐక్యతతో లాల్- నీల్ ఐక్యత దిశగా ప్రయాణించటం ఈ సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా ఈ సమాజాన్ని మత ప్రాతిపదికన చీల్చి ప్రయోజనాలు పొందుతున్నాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ బలహీనవర్గాల బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. దేశం మొత్తం మతోన్మాదుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని ఈ నేపథ్యంలో పోరాటాలకు ప్రతిరూపాలైన మార్క్స్ భావజాలాన్ని పుణికిపుచ్చుకున్న వామపక్ష శక్తులు అంబేద్కరిజాన్ని భారతదేశంలో ఇనుమడిం పజేస్తున్న క్రమంలో నిరంతరం కుల నిర్మాణం కోసం పాటుపడుతున్న దళిత శక్తులు ఏకమై మతోన్మాద శక్తులను ఎదిరించాల్సిన అవసరం గురించి ఈ సదస్సులో చర్చిస్తారన్నారు. ఈ సదస్సులో మార్క్స్ సిద్ధాంతం-భారతదేశం అంశంపై వీక్షణం పత్రిక సంపాదకులు, కవి, రచయిత ఎన్ వేణుగోపాల్ ఉదయం10గంటల నుండి మధ్యాహ్నం1గంట వరకు ప్రసంగిస్తారని భోజనం అనంతరం రెండవ క్లాస్ అంబేద్కరిజం - భారతదేశం అనేఅంశంపై మధ్యాహ్నం 2గంటల నుండి నాలుగు గంటల వరకు నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్అబ్దుల్ నూర్ బాషా ప్రసంగిస్తారన్నారు. ఈ సదస్సుకు వామపక్ష మేధావులు, దళిత బహుజన, ప్రజా సంఘాల మేధావులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై భవిష్యత్తు భారతావని నిర్మించేందుకు అడుగులు ముందుకువేయాలనికోరారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధం కావాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య పిలుపునిచ్చారు. సీపీఐ ఆత్మకూరు నియోజకవర్గ సమితి సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం హజరత్తయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని అంత మొందించాలంటే కలిసొచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని బిజెపి మతతత్వ వైఖరిని ఎండగట్టాలని కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ఒక్కొక్కటిగా ప్రైవేటు పరం చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపుగానే జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారన్నారు. జీవో నెంబర్ ఒకటిని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. జగనన్న కాలనీలకు 1,80,000 మంజూరు చేశారన్నారు. లక్షా ఎనభై వేల రూపాయలతో ఇల్లు నిర్మించడం సాధ్యం కాదని, వెంటనే ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పిం చాలన్నారు. జనవరి 17 నుంచి 31వ తేదీ వరకు టిడ్కో లబ్ధి దారుల సమస్యల పైన జగనన్న కాలనీ సమస్య లపై, సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఆత్మకూరు నియోజక వర్గంలో సమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్క రించే లా ఆందోళన చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఆత్మకూ రు నియోజకవర్గ కార్యదర్శి యామాల మధు, మరిపాడు రైతు సంఘం నాయ కులు నారాయణ మర్రిపాడు మండల కార్యదర్శి మాభాష, రామసుబ్బారెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు నాయబ్ బాష, మహేష్, కృష్ణ, పుల్లయ్య నియోజకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నవరత్నా లు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయా లని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశిం చారు. శనివారం హౌసింగ్ డే సందర్భా న్ని పురస్కరించుకుని స్థానిక వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లే అవుట్ ను కమిషనర్ సం దర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్దిదారుల భాగ స్వామ్యం తో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్య వేక్షించాలని సూచించారు. సచివాలయ అమెనిటీస్ కార్య దర్శులు లే అవుట్ల నిర్మాణ పనుల్లో లక్ష్యాలను నిర్దేశించి అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గా లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటా యించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డి.ఈ దయాకర్, ఏ.ఈ లు పాల్గొన్నారు.

ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలలి: విద్యార్థి జేఏసీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పెద్ద ఆసుపత్రిలో తలుపులు, ద్వారాలు చెద లు పట్టడానికి కారణమైన ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలే జ్ సూపరింటెండెంట్‌కి విద్యార్థి జేఏసీ వినతి పత్రం అందించారు. ఏసిఎస్ ఆర్ మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో చిన్న పిల్లల హాస్పిటల్ జనరల్ వార్డులల్లో లక్షల రూపాయల ఖర్చు పెట్టి ప్రభుత్వ ధనంతో నిర్మించి న గదులు తలుపులు చెదలు పట్టి పోవడం చూస్తుంటే ఆ ఏజెన్సీ పెస్ట్ కంట్రోల్ ఎలా పని చేశారో అర్థం అవుతుందని దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ సిద్ధా నాయక్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆదిత్య సాయి నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి లీలామోహన్ మాట్లాడుతూ ఏజెన్సీ వారికి నెలకి మూడు లక్షల రూపా యలు ఇస్తున్న ప్రజాధనం వృథా కావడంతో పాటు దాదాపు రూ.30 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు పేపర్లో వస్తే గాని సూపరింటెండెంట్ గాని కోఆర్డినేటర్ గాని తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందని తక్షణం సూపరింటెండెంటు, కోఆర్డినేటర్ స్పందించి హాస్పిటల్ లో నిజంగా ఎంత ఆస్తి నష్టం జరిగిందో గుర్తించి ఆ ఏజెన్సీపై కేసు నమోదు చేయడంతో పాటు ఆ ఏజెన్సీ వల్ల జరిగిన నష్టాన్ని వారి ద్వారా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ నాయకులు కే సంజయ్ కుమార్, సాజిద్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు జాతీయ స్థాయిలో ప్రశంసలు

అభినందించిన ఉపకులపతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కాకుటూరు, విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ తరపున తొమ్మిది మంది విద్యార్థు లు 12 జనవరి నుంచి16 జనవరి 2023 వరకు అగ్రికల్చర్ యూనివర్శిటీ కర్ణాటక హుబ్బాలి, ధర్వాద్‌లో నేషనల్ యూత్ ఫెస్టివల్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ నేషనల్ యూత్ ఫెస్టివల్ కి ముఖ్య అతిథులుగా ప్రధాని నరేంద్ర మోడీ, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మాయి, కేంద్ర కిడాల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు. అంతేకాక ఈ నేషనల్ యూత్ ఫెస్టివల్ కు 28 రాష్ట్రాలకు సంబంధించిన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీ ర్ల పాల్గొన్నారు. యూత్ ఫెస్టివల్ క్యాంప్లో సాంస్కృతిక సాంఘిక యోగా కార్యక్ర మాల్లో చురుగ్గా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యం. పూర్థిరాజ్,యం. సూర్యతేజ, జి. నవ్యశ్రీ, కె.సందీప్ కుమార్, ప్రియ, శ్రీనివాసులు, జాహ్నవి, వైష్ణవి, జ్ఞాపిక పాల్గొన్నారు. విక్రమ సింహపురి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గా యం. పూర్థిరాజ్,యం. సూర్యతేజ, జి. నవ్యశ్రీ, కె.సందీప్ కుమార్, ప్రియ, శ్రీనివాసులను ఉపకులపతి జి. యం సుందర వల్లి అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో విజయాలను సాధించి విశ్వవిద్యాలయానికి మంచిపేరు తీసుకు రావాలని విద్యార్థు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య. పి. రామ చంద్రారెడ్డి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. విజయ ఆనంద బాబు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్అల్లం, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కేసునీత డాక్టర్ కే.విద్యా ప్రభాకర్ విద్యార్థులను అభినందించారు.

విద్యుత్ వాడకంపై జాగ్రత్త పాటించాలి

విశాలాంధ్ర-లింగసముద్రం: వనరుల సద్వినియోగం, ఇంధన పరిరక్షణ, విద్యుత్ వాడకాల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటిం చాలని మండలంలోని తిమ్మారెడ్డి పాలెం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షేక్ హఫ్తార్ అహ్మద్ చెప్పారు. శక్తి పరిరక్షణ వారోత్సవాలలో భాగంగా శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు శక్తి పరిరక్షణపై గ్రామం లో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి వాడకంపై కరపత్రాలను అంద జేశారు. శక్తి పరిరక్షణ పై విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి పాలెం వైసిపి కేశం రెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సుపరి పాలన రావాలంటే పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయాలి

- జనసేన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: 32 కేసులతో పోలీసులను అడ్డు పెట్టుకుని మద్యం మాఫియా, భూదందా, ఇసుక మట్టి మాఫియా తో ప్రజలను దోచుకునే నిందితుల పాలన పోయి మంచి పరిపాలన రావాలంటే పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి ని చేయాలని రాష్ట్ర ప్రజలను నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజక వర్గం పరిధిలోని సైదాపురం మండలం కేంద్రంలో శనివారం జనసేన నూతన సంవత్సర క్యాలండర్ లను ఆయన మండలం అధ్యక్షులు తొండమనాటి శివ ఉపాధ్యక్షులు నవీన్,పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యం లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు శివ మాట్లాడుతూ సైదాపురం మండలంలో జనసేనని బలో పేతం చేస్తున్నామని 2024 లో పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి ని చేస్తామన్నారు. మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకం దుష్పరి పాలన చూస్తున్నామని జగన్ పాలన పోయి మంచి సుపరిపాలన అందేందుకు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి ని చేసేందుకు రాష్ట్రంలో 5 కోట్ల ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ.8,76,980 ఆదాయం

విశాలాంధ్ర -పలేటివారి పాలెం: మండలంలోని మాల కొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవ స్థానంను దర్శించు కునేం దుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చి తమ మొక్క లు తీర్చుకున్నారు. శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవ స్థానంకు 8,76, 980 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వా హణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ.5,200 రూపాయలు, కుంకుమార్చన ద్వారా రూ.21, 880, తలనీలాల ద్వారా రూ.25, 925 ఆదాయం వచ్చింది. వాహన పూజల ద్వారా రూ.2, 520, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.1,31, 400, స్థల పురాణం ద్వారా రూ.1,320, రూము అద్దెల ద్వారా 19, రూ.330, కవర్లు ద్వారా రూ.4, 200, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.1,48, 285 ఆదాయం లభించింది. అన్న ప్రసాదాల ద్వారా రూ.5,06,404, ఇతరవిరాళాల ద్వారా రూ.10,516 మొత్తం 8,76,980 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

బండి శ్రీనివాసరావుకు అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఏపీ యన్‌జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలలో నూతనంగా ఏకగ్రీ వంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు ఏపీ జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాస రావు శనివారం మొట్ట మొదటి సారి గా నెల్లూరు కు విచ్చేసిన సంద ర్భం గా నెల్లూరు జిల్లా ఏపీయన్ జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు వెంకటస్వామి అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయవర్మ, కోశాధికారి బందారుపల్లి. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలసి నెల్లూరు జిల్లా శాఖ పక్షాన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వహించాలి

- సచివాలయ సిబ్బందికి కమిషనర్ ఆదేశం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు 54వ డివిజన్ 54/4 భగత్ సింగ్ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ హరిత శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందు బాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజక వర్గం పరిధిలోని 24వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో ఇటీవల సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ టోర్న మెంట్ విజేతలకు వైసీపీ సేవా రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి బహుమ తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతిని పురస్క రించుకుని ఆటల పోటీలను నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. క్రీడలకు తమ వంతు ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోనగర మేయర్ పొట్లూరి స్రవంతి స్థానిక కార్పొరేటర్ ఆరవ శాంతి,2వడివిజన్ కార్పొరేటర్ రామ్మోహన్, డివిజన్ ఇంచార్జ్ అరవ శ్రీనివాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు: పెంచలకోన లక్ష్మీనరసిం హ స్వామి కళ్యాణ మహో త్సవం పండితులు నాగ రాజు స్వామివేద మంత్రా లతో అంగ రంగ వైభవం గా స్వామి నిత్య కళ్యాణం మం డపం లో నిర్వహిం చారు. శని వారం ఉద యం 5గంటలకు స్వామి వారికి ప్రదాన అర్చకులు సీతా రామయ్యస్వామి, పెంచల పెంచల య్య స్వామి, ఆర్చకులు శశిస్వామి,త్రినాధ్ స్వామి, నాగ రాజుస్వామి, వినోద్ స్వామి, మల్లికార్జున స్వామి, మధుస్వామి, సాయి స్వామి, తదితర అర్చకుల, పండితుల వేదమంత్రాల నడుమ స్వా మి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలలో స్వామిని భక్తులు నేత్రా నందంగా, నయనా నందకరం గా దర్శించుకున్నారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నిత్య కళ్యాణ మండపంలో మేళతాళాల మధ్య పండితుల వేద మంత్రాల నడుమ స్వామి వారి కళ్యాణాన్ని నయనానందకరంగా భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం దీపాలం కర ణ సేవ, స్వామికి తిరుచ్చి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తుల కు అన్నిసౌకర్యాలు కల్పించారు.

టిడిపి చెక్ బౌన్స్ అయ్యాయని వైసీపీ చేస్తున్న ప్రచారం అవాస్తవం: టిడిపి

విశాలాంధ్ర - నెల్లూరు: టిడిపి ప్రతిష్టాత్మకంగా నిర్వ హి స్తున్న "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్ర మంలో భాగంగా డిసెంబర్ 28వ తేదీన కందుకూరు వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేసిన రోడ్ షోలో జరిగిన దురదృష్టకర సంఘటన తీవ్రమైన బాధను కలిగించిందని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అన్నారు. టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మోషే మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని బాధిత కుటుంబాలు బాధపడేలా ఆంధ్రప్రభ పత్రిక యాజమాన్యం వార్తను రాయడం దౌర్భాగ్యమైన పరిస్థితి అని , అవకాశ ముంటే బాధిత కుటుంబాలకి అండగా నిల బడాలే తప్ప ఇలాంటి వార్తలు రాసి బాధిత కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టకర సంఘటనలో చనిపోయిన ఎనిమిది మంది కుటుంబ సభ్యులకు టిడిపి తరఫున ఇచ్చిన చెక్కులు ఏ ఒక్కటీ కూడా బౌన్స్ కాలేదని వైసీపీ కావాలనే రాద్ధాంతం చేస్తోందని వారు ఉపయోగించే అధికారికమైన ఫేస్‌బుక్ పేజీలో ఇటువంటి అసత్య వార్తలను పెట్టడం అంటే ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి లేదని శవాల మీద రాజకీయం చేసే అలవాటు వైసీపీ దేనని మోషే తీవ్రమైన ఆరోపణ చేశారు. చెక్ బౌన్స్ అంటూ వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని బాధిత కుటుంబాలందరూ 'మా డబ్బులు మాకు వచ్చాయి మేము ఎవరికీ మా డబ్బులు రాలేదని ఏ మీడియా మిత్రులతోటి మాట్లాడలేదు..' అని చెప్తున్నా కొంతమంది కావాలనే రాజకీయం చేసి చంద్రబాబు నాయుడుకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి పిచ్చి పిచ్చి రాతలు రాయిస్తున్నారని మోషే ధ్వజమెత్తారు. మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , కందుకూరు పట్టణం ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు , కందుకూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా శ్రీనివాసులు , ఉలవపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల రమేష్ , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి లింగాబత్తిన మాల్యాద్రి , లింగసముద్రం మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి , వలేటివారిపాలెం మండలం తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు మనికే మాల్యాద్రి , పున్నేపల్లి మస్తాన్ రావు , దువ్వూరి రమేష్ చంద్ర , చింతల సింగయ్య , ఆంద్ర వెంకటేశ్వర్లు , దార్ల సుబ్బారావు , కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్య క్షులు జడ రవీంద్రబాబు పాల్గొన్నారు.

26 నుంచి ఫ్లెక్సీల నిషేధం

- పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించండి
- నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ హరిత

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: పర్యావరణ రక్షణ చట్టం అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీ, వినియోగాలను ఈనెల 26 వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో నిషేధిస్తున్నట్లు కమిషనర్ హరిత వెల్లడించారు. కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళికా విభాగం, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, నగర వ్యాప్తం గా ఉన్న ఫ్లెక్సీ, సైన్ బోర్డ్ తయారీదారులతో సమావేశాన్ని శనివారం నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాలను వారికి సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది జనవరి 26 వ తేదీ నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేదించారని తెలిపారు. రాష్ట్రంలో ఏ వ్యక్తీ ప్లాస్టిక్ ఫ్లెక్సీ మెటీరియల్ తయారీ చేయుట, దిగుమతి, బ్యానర్ ల ముద్రణ, వినియోగం, రవాణా, ప్రదర్శన వంటి అన్ని అంశాలపై పూర్తి నిషేధం అమలులోకి వస్తుందని వివరించారు. కార్పొరేషన్ పరిధిలోని ఆరోగ్య అధికారులు, నగర పాలక సంస్థ కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, సచివాలయం శానిటరీ కార్యదర్శులతో ప్రత్యేక డ్రైవ్ లను నిర్వహించి, చట్టాన్ని అతిక్రమించిన వారిపై పర్యావరణ రక్షణ చట్టం 1986 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. దానితో పాటు ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లు నగరంలో వాణిజ్య సముదాయ ప్రాంతాల్లో ప్రదర్శిస్తే నిర్వాహ కులకు చదరపు అడుగుకు వంద రూపాయల వంతున జరిమానాలు విధిస్తామని స్పష్టం చేసారు. నగరంలో ఇప్పటికే ఉన్న ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, సైన్ బోర్డులను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, వ్యాపార ప్రచారం నిమిత్తం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. పర్యావరణ పరి రక్షణ, భవిష్యత్ తరాల మనుగడకై చేస్తున్న అత్యున్నత కార్యక్రమాన్ని ప్రజలంతా బాధ్యతగా భావించి సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ రాజశేఖర్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి కామాక్షితాయిని దర్శించుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు జిల్లా ప్రాసిక్యూటర్ డిప్యూటీ డైరెక్టరు ఎస్.వి.ఎల్. ఎన్. ఎస్.ఆర్.వి ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం విజయ శనివారం మల్లికార్జున స్వామి కామాక్షితాయిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మ ణ్యంనాయుడు, కార్యనిర్వహణాధికారిడబ్బుగుంట వెంకటేశ్వర్లు శ్రీ లక్ష్మీ గణపతి స్వామికి, మల్లికార్జున స్వామికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, కామాక్షితాయి అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారిని శేషవస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందించారు. వీరి వెంట జిల్లా న్యాయస్థాన అధికారులు పాల్గొన్నారు.

ఏపీ జెన్‌కో ప్రైవేటీకరణ రద్దు చేయకపోతే ఆందోళన ఉధృతం

- ఏపీ జెన్‌కో జేఏసీ పరిరక్షణ కమిటీ హెచ్చరిక

విశాలాంధ్ర- ముత్తుకూరు: ఏపీ జెన్‌కో ప్రైవేటీకరణవ్యతిరేక పోరాటం365 రోజులకు చేరుకుంది ఈ సందర్భంగా ఏపీ జెన్‌కో గేటు వద్ద తొలుత ఉద్యోగు లు, కార్మికులు పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించారు. ఏపీ జెన్‌కో జేఏసీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం భారీ బహిరంగ సభ జరిగింది. సిఐటీయు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన పోరాట సభలో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎంమోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని లేకుంటే జెన్‌కో నుండి మహా పాదయాత్ర నిర్వహిస్తామని, జెన్‌కో ముట్టడికి సైతం వెనకాడేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ఏపీ జెన్‌కోను ప్రభుత్వ రంగంలోనే కొనసా గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూడవ యూనిట్‌ను జాతికి అంకితం చేసి మొత్తం మూడు యూనిట్లను కలిపి 21 వేల కోట్ల ప్రజల ఆస్తిని అదానీకి అంకితం చేసేందుకు పూనుకోవడం సిగ్గుచేటని విమర్శిం చారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి మూలంరమేష్ మాట్లాడుతూ సంవత్సరం రోజులపాటు ఆందోళన చేయడం అభినందనీయమని ప్రభుత్వం ప్రైవేటీకరణపై నిర్ణయాన్ని ఉపసంహరించుకునే దాకా ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ జెన్కోను సమర్థ వంతంగా నిర్వహించలేకపోవడం ముఖ్యమంత్రి జగన్ చేతగాని తనానికి నిదర్శ న మని, జెన్కోను నష్టాల్లోకి నెట్టి ప్రైవేటీకర ణకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. సిపిఐ జిల్లా నాయకు లు పి. శంకర్ కిషోర్ మాట్లాడుతూ ఉద్యమాలను అణిచివేసేందుకు జీవో నెంబర్ ఒకటి తీసుకువచ్చారని ,ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే వైసీపీ ప్రభుత్వం ఇంటికి పోవడం తథ్యమని పేర్కొన్నారు. ఏపీ జెన్కో ఇంజనీర్ల అసోసియేషన్ నాయకులు గుమ్మడి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇంజనీర్లు, రెగ్యులర్ ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. సిపిఐ జిల్లా నాయకులు నందయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సిఎస్ సాగర్, కెరాంబాబు, ఐఎఫ్టియున్యూ నాయకులు లక్ష్మీరెడ్డి , పి యానాదయ్య ,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, సిపిఐ ఎం నాయకులు గడ్డం అంకయ్య, నక్కరాధయ్య , టిడిపి నాయకులు యు సురేంద్ర బాబు, హరికృష్ణ, రసూల్ , కాంతారావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ , కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుమన్ పి రామయ్య తదితరులు ప్రసంగించారు. ఏపీ జెన్కో జేఏసీ నాయకు లు సిహెచ్ ఆదిశేషయ్య, అనిల్, సుబ్బలక్ష్మి, నక్కమోహనరావు, భాస్కర్, నాగరా సునీల్, రవీంద్ర పాల్గొన్నారు.

రూరల్ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నాలుగ వ మైలు సీబీవై కళ్యాణ మండపంలో వైసీపీ యువనేత దాట్ల చక్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహిం చిన ఆత్మీయ సమావేశం విజయవంతమైంది. సుమారు 3000 మంది యువత ఈ సమావేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ అభివృద్ధిలో యువత మరింత కీలక పాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు. చక్రవర్ధన్ రెడ్డి తరఫున ఎవరు తన కార్యాలయానికి వచ్చిన తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. వైసీపీ యువ నేత దాట్ల చక్రవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తన తుదిశ్వాస ఉన్నంతవరకు కోటంరెడ్డి సోదరుల అడుగు జాడల్లో నడుస్తా మన్నారు. నమ్మిన వాళ్లకోసం కోటంరెడ్డి సోదరులు ఎంతవరకైనా పోరాటం చేస్తారని అందుకుతానే ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. బిజీ షెడ్యూల్ వల్ల అందరిని వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించకపోయిన ఇంత పెద్ద ఎత్తున యువత తరలి రావడం ఆనందంగా ఉందన్నారు. వారిచ్చిన నమ్మకాన్ని చివరి వరకు నిలబెట్టు కుంటానని చక్రవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ చక్రవర్ధన్ రెడ్డి, వారి అనుచరులకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, కార్పొరేటర్లు జానా నాగరాజు, రామ్మోహన్ రావు, కోడూరు కమలాకర్ రెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, వెంకటేష్ చౌదరి, ప్రసాద్ సురేంద్ర యాదవ్ కరిముల్లా, నాపా సుబ్బారావు, వాల్మీటి సుధాకర్, అంకబాబు పాల్గొన్నారు.

యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ కేంద్రం వారి ఆధ్వర్యం లో యుజన అధికారి మహేంద్ర రెడ్డి సారథ్యంలో పొదలకూరు బ్లాకు స్పోర్ట్స్ మీట్ నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాల నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రగతి యువ కేంద్రం సహ కారంతో జరిగింది. ఈ కార్యక్ర మంను ఉద్దేశించి కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మండల అధ్యక్షు లు పముజుల దశరథ రామయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి దేహదారుఢ్యానికి ఉప యోగపడ తాయని, క్రీడల వల్ల విద్యార్థిని విద్యార్థులలో నూతన ఉత్సాహం ఉంటుందని, ప్రతి ఒక్కరూ క్రీడలను ఆదరించాలని తద్వారా సమాజంలో మానసిక రుగ్మతలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.పి గౌరవ అధ్యక్షులు అనుమల జయప్రకాష్ శ్రీధర్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్, ప్రగతి యువ కేంద్రం కార్యదర్శి కొండాపురం వెంకటేశ్వర్లు, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్. షేక్. రసూల్, ప్రిన్సిపల్ కొండయ్య,రాజేష్ అధ్యాపకులు, అధ్యాపకేతర అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు టిడిపి మండల విస్తృత స్థాయి ఎస్సీసెల్ సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి ఆదేశాలతో మండల స్థాయి ఎస్సీ సెల్ సమావేశం మండల అధ్యక్షులు దందోలు, వెంకటేశ్వర రెడ్డి ప్రత్యక్ష పర్య వేక్షణలో జరుగుతుందని తెలిపారు. శనివారం వేంకటే శ్వర రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9.30 గం టలకు మదెల మడుగు సెంటర్‌లో టిడిపి రాపూరు మండల విస్తృతస్థాయిఎస్సీ సెల్ సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, మాజీ మంత్రి పరసరత్నం, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతి బాబు హాజరవు తారన్నారు. మండలం లోని 21 పంచాయతీలలోని ఎస్‌సిసెల్ టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జు లు రాపూరు మండలంలోని ప్రతి పంచాయతీలోని ఎస్సీ సెల్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎస్సీ సెల్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షు లు దందోలు వేంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు.

పురందరపురంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర- నెల్లూరు: కోవూ రు శాసన సభ్యు లు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేతుల మీదుగా మం డల పరిధిలోని పురం దర పురం గ్రామంలో గ్రామ స్తుల మేరకు వివి ధ అభివృద్ధి కార్యక్ర మా లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ స్తు లకు ఇచ్చిన వాగ్దానం మేరకు 7 లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే పది లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడ్డంలో నాయకులు అధికారులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ ఉప చైన్ పర్సన్ లలితమ్మ ఎంపీడీవో నరసింహారావు ఏపీఎం లలిత పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల కోసం ఇప్పటినుంచే కష్టపడాలి

నెల్లూరు ఎంపీ ఆదాల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రానున్న ఎన్నిక లను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుంచే కష్టపడాలని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వైసీపీ శ్రేణులకు పిలుపు నిచ్చా రు. కావలిలో శనివారం జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమా వేశంలో మాట్లా డుతూ ఈ సభ ఉద్దేశం ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమా యత్తం చేయడమేనని అన్నారు. వైసిపి ఇన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రతిపక్షం అర్థం లేని విమర్శలు చేస్తుందని పేర్కొన్నారు. అందుకని పార్టీ వర్గాలు సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి పేద కుటుంబానికి లబ్ధిని అందిస్తున్న పార్టీకి విజయాన్ని చేకూర్చే దిశగా కృషి జరగాలన్నారు. కావలి నియోజకవర్గంలో రామాయపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్, వంటకాలువలు పూర్తి అయితే నెల్లూరు లాగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. వైసీపీ పార్టీ వ్యవస్థ టిడిపి కంటే బలంగా ఉందని, అందువల్ల రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా శ్యాంసుందర్ రెడ్డిని, చంద్రశేఖర్ రెడ్డిని కూడా గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, కావలి పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, జడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, కోటేశ్వర్ రెడ్డి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, పార్టీ కార్యకర్తలు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ముస్లింలపై దారుణాలు: టిడిపి



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్ బాషా (బాబా) ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హయాత్ బాషా మాట్లాడుతూ నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో మస్జిద్, దర్గా కూల్చే కుట్ర జరుగుతోందని మండి పడ్డారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఆయన అనుచరులు అధికారులను అడ్డం పెట్టుకొని మైనింగ్ మాఫియా ముస్లింల మనో భావాలను మంట కలుపుతుంటే అసెంబ్లీలో జగన్‌ను నవ్వించడానికి జోకులు వేసే బుగ్గన ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ముస్లింల పై దారుణాల దొంగ కేసులు ఒకపక్క పెడుతూ మరో పక్క ముస్లింల చిహ్నాలు ధ్వంసం చేయడంలో దేశంలో మొదటి స్థానం జగన్ సర్కార్‌దేనని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతానని హామీ ఇచ్చిన జగన్ ఈ ఆ ఆస్తులు వక్ఫ్‌బోర్డు కు చెందినవి అని రిపోర్ట్ ఇచ్చే అధికారులను నిర్దాక్షిణ్యంగా సస్పెండ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీ మినిస్టర్ అంజద్ బాషని కడప నియోజవర్గం ప్రాతినిధ్యం వహిస్తున్న మీ నియోజకవర్గంలో రఖిబ్ షా వలి దర్గాకు సంబంధించిన ఐదు ఎకరాల 70 సెంట్లు భూమి సజ్జల రామకృష్ణారెడ్డి బామ్మర్ది కబ్జా చేస్తే ఏం చేస్తున్నావ్ అంజద్ భాష ఒక ముస్లిం జాతి ద్రోహి అని మండిపడ్డారు. మొన్నటికి మొన్న కుప్పం నియోజక వర్గంలో చంద్రబాబు నాయుడు పర్యటన ఉంటే పిల్లలు లో ప్రతి వాదమై 9 మంది ముస్లిం సోదరులను కేసులు పెట్టి జైల్లో వేసిన దౌర్భాగ్యం ఈ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ఉందన్నారు. నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూల్ అనంతపురం , నంద్యాల , విజయవాడ , వైజాక్ , లాంటి పట్టణ నడిబొడ్డున ఉన్న ఆస్తులకు కనీసం ఇది ముస్లింల భూమి అని చెప్పుకునే పరిస్థితుల్లో ముస్లింల లేరని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముస్లింల సమస్యలు వారి మసీదుల ఆస్తులు వారికీ రావలసిన హక్కులు, మన వక్ఫ్ ఆస్తుల కోసం టిడిపి పోరాటం చేసి సాధించుకుంటామన్నారు.

అదానీ వరల్డ్ స్కూల్ లో ప్రీ ప్రైమరీ స్కూల్లో ఆట స్థలం ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పిల్లల ఎదుగుదల పర్యావరణం పై ఆధారపడి ఉంటుంది. ఆటలు అందుకు ఎంతోదోహ దపడతాయి. అలాంటి ఆటలను పిల్లలు ఆడుకోవడానికి వీలుగా అదానీ వరల్డ్ స్కూల్లో నర్సరీ చిన్నారుల ఆట స్థలంను (ప్లే జోన్)' నిర్మించారు. దీన్ని అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ (ఎకెపిఎల్), సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ ప్రారం భించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారం భమైం ది. అనంతరం ప్రిన్సిపాల్ రితేష్ మెహతా, సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేశారు. ముఖ్య అతిథి రాజేష్ రంజన్ మాట్లాడుతూ పిల్లలు అమ్మఒడి నుండి పాఠశాలకు చేరుతారని అటువంటి పాఠశాల పిల్లలకు కలలను సాకా రం చేయడానికి స్ఫూర్తినిచ్చే విధంగా ఉండాలన్నారు. ముఖ్యం గా చిన్న పిల్లలను ఆకట్టుకునే విధంగా అనేక రంగులతో ఆకర్షించాలని తెలిపారు. ఎరు పు, నీలం, ఆకుపచ్చ, పసుపు, గులాబీ, నారింజ వంటి ప్రకాశవంతమైన రంగులలో పెయింట్ చేయబడిన గోడలతో ప్లే రూమ్ లోకి అడుగుపెడుతున్నప్పుడు పిల్లల ఊహా శక్తి ఎంతో అద్భుతంగా ఉంటుందన్నారు. కంటికి నచ్చే రంగులు మనసుకు శక్తిని, ఉల్లాసాన్ని ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపారు. గోడలపై ఉండే కార్టూన్ బొమ్మలు పసిపిల్లల మనస్సులపై ప్రభావాన్ని చూపడమే కాకుండా, వివిధ కార్టూన్ పాత్రలు స్నేహం, నిజాయితీ, సత్యం సందేశాలను అందిస్తా యన్నారు. పిల్లలు కొత్త రకంగా చదువును అభ్యసించే విధంగా కొత్త పద్ధతులను అవకాశాలను కల్పించే కార్యక్ర మాలను, సురక్షితమైన వాతావరణాన్ని అందించాలని తెలిపారు. రాజేష్ రంజన్ అదానీ వరల్డ్ స్కూల్ సిబ్బందిని అభినందించారు.

సచివాలయం సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: సచివాలయం సిబ్బంది బాధ్యతగా పనిచేసి ప్రజలకు సేవచేయాలని కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని పోకూరు పంచాయతీ లోని పోకూరు, కుమ్మరిపాలెం గ్రామా లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రొండవ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి హాజరై గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎండ్లూరి చెంచమ్మ మాకు అమ్మ ఒడి రాలేదని అన్నారు. గురిజాల ఎస్తేరమ్మ పింఛన్, ఇల్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే ను అడిగారు. ఎండ్లూరి మేరి మరగుజ్జు పింఛన్ ఇప్పించాలన్నారు. ఎండ్లూరి జక్రయ్య మరియు అద్దంకి చిన్నమ్మి తమకు ఉపాధి హామీ డబ్బులు రాలేదని ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చారు. ఎండ్లూరి రాజారావు తమకు సైడు కాలువలు కావాలని అడిగారు. మద్దాలి ఆశీర్వాదం డప్పు కళాకారుల పింఛన్ కావాలని తదితర సమస్యలు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొని రాగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులను పిలిచి గుర్తించిన సమస్యలు వారం లోగా పరిష్కరించాలన్నారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్దాలి కళావతి ట్రై సైకిల్ కావాలని అడిగారు. స్పందించిన ఎమ్మెల్యే ట్రై సైకిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రం లోని అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. అభివృద్ధి పథకాలు ఒక వైపు సంక్షేమ పథకాలు ఒక వైపు ప్రజల్లోకి తీసుకొని వెళ్తూ ప్రభుత్వం జోరుగుర్రాల స్వారీ చేస్తుందని అన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక పార్టీలకతీతంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన రంజకపాలన అందిస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని , సచివాలయసిబ్బంది సచివాలయం వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని

సూచించారు. అధికారులు, ప్రజా ప్రతి నిధులు గ్రామం లోని సమ స్యలు పరిష్కరించి సమన్వయం తో పనిచేయా లని ఆయన కో రారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ నూకతోటి విజయలక్ష్మి వీర నారాయణ, స్థానిక సర్పంచ్ పర్రె కనకరత్నం,ఉపసర్పంచ్ ఉన్నం చరత్, జెడ్పిటీసీ ఇంటూరి భారతి హరిబాబు, ఎంపిపి పొను గోటి మౌనిక,స్థానిక నాయకులు అప్పనబోయిన రామయ్య, పర్రె జగదీష్, అత్తోట చెన్నయ్య,వడ్లమూడి వెంకటేశ్వర్లు, అప్పనబోయిన మాధవ, అత్తోట వెంకటేశ్వర్లు,వడ్లమూడి వెంకట సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి, నవులూరి శ్రీనివాసులు, కనపర్తి వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో రఫిక్ అహ్మద్,ఎస్ ఐ సుదర్శన్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్,అబ్దుల్ భారీ,ఏపీఓ సమీర్ బాష,,,ఆర్డబ్ల్యూఎస్ జెఇ నాయబ్ రసూల్,ఏ ఓ హేమంత్ భరత్ కుమార్,పంచాయతీ రాజ్ జెఇ గోపీచంద్ రెడ్డి, విద్యుత్ ఏ ఈ రవిచంద్ర, ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర,నూకతోటి విజయలక్ష్మి, సర్పంచులు ఇరుపని సతీష్,వింజం వెంకటేశ్వర్లు, నాయకులు.ఇంటూరి హరిబాబు, అనుమోలు వెంకటేశ్వర్లు, కుంబాల క్రాంతి,పరిటాల వీరాస్వామి,నాగిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి,యాళ్ల శివకుమార్ రెడ్డి,యాళ్ల కిషోర్ రెడ్డి, నూకతోటి వీరనారాయణ, నలులూరి హాజరత్తయ్య, కొల్లూరి గోవిందు, వడ్లమూడి రమేష్, దువ్వూరి ప్రసాదు,నత్తా బాబూరావు,నత్తా రజిని, గోను మాల్యాద్రి,కొల్లూరి లక్ష్మీ నరసింహం పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సచివాల సిబ్బంది వలంటీర్లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

250వ రోజుకు పవనన్న ప్రజాబాట

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీ నియోజక వర్గంలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 250వ రోజున 54వ డివిజన్లో కార్యకర్తల ఉత్సాహం నడుమ ఘనంగా జరిగింది. వెంకటేశ్వరపురం మెయిన్ రోడ్డులో గుమిగూడిన కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో కేతంరెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం కేతంరెడ్డి వినోద్ రెడ్డి 250వ రోజు సందర్భంగా సైనికుడు ఇంటికి సేవకుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక జనసేన నాయకులు కుక్కా ప్రభాకర్ ఇంటికి చేరుకుని వారి సాధక బాధకాలను తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, జనసైనికు లతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్లిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవనన్న ప్రజాబాట కార్యక్రమం ప్రజలందరి అపూర్వ ఆదరణతో 250వ రోజుకి చాలా ఆనందంగా ఉందని అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన కోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలను గౌరవించుకోవడం, వారికి సముచిత స్థానం కల్పించడం తన బాధ్యత అని అన్నారు. అందులో భాగం గానే నేడు సైనికుడు ఇంటికి సేవకుడు కార్యక్ర మాన్ని ప్రారంభిం చామని, ఈ కార్యక్రమం ద్వారా జనసైని కుల ఇంటికి చేరి వారి సాధకబాధకాలు తెలుసు కుం టా మన్నారు. పవనన్న ప్రజాబాటతో పాటు వివిధ డివిజన్లలో కార్యకర్తల ఇంటి కి వెళ్లేలా ఈ కార్యక్రమం కూడా జరుగు తుందన్నారు. జనసేనని నెల్లూరు సిటీ నియోజక వర్గంలో బలంగా నిలపడంలో కార్యకర్తల కృషి ఎంతో ఉందని, ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా నిలుస్తా మన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా తనను సంప్రదించవచ్చని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకు మురళి రెడ్డి, కుక్క ప్రభాకర్, కార్తిక్, హేమంత్ రాయల్, జీవన్, శ్రీకాంత్, వినయ్, సురేష్, వెంకటేశ్వర్లు, శర్మ శిరీష, సృజన, కుసుమ, ఝాన్సీ, ప్రీతి పాల్గొన్నారు.